బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేత ఎక్కడ?

- వరద బాధితుల గోస పట్టదా? :

కేసీఆర్‌కు మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్న

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

భారీ వర్షాలతో తెలంగాణ అతలాకుతలమైతే బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఎక్కడ ఉన్నారని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ప్రశ్నించారు.వరద బాధితుల గోస పట్టదా? అని నిలదీశారు. ఇంత జరుగుతుంటే ఫామ్‌హౌస్‌లో ఏం చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రజలకు భరోసా ఇస్తూ సర్కార్‌కు సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన ఆయన ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష పాత్ర పోషించకుంటే ఎలా? అంటూ నిలదీశారు. రాజకీయాలను పక్కన పెట్టి సాయం చెయ్యాల్సిన సోయి లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మొన్నటి వరకు కవిత బెయిల్ కోసం కష్టపడ్డారు. తండ్రి ఫామ్‌హౌస్‌లో ఉంటే, కేటీఆర్ ఇగ్లాండ్‌లో రిలాక్స్ అవుతున్నడు. ఇంగ్లాండ్‌లో విహార యాత్రలో ఉండి సోషల్ మీడియాలో ట్వీట్ చేస్తున్నారు. కేటీఆర్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ మరిచి సోషల్ ట్వీట్‌లు పెడుతున్నారు' అని ఎద్దేవా చేశారు. నాలుగు రోజులుగా సీఎం, మంత్రులు వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్నారని చెప్పారు. కేటీఆర్‌కు హెలికాప్టర్ సోకులు తప్ప మరేం లేదని విమర్శించారు.

వరద బాధితులకు ఒక రోజు వేతనం రూ.100 కోట్ల విరాళం

- ప్రకటించిన తెలంగాణ ఉద్యోగుల జాక్ చైర్మెన్ లచ్చిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరద బాదితుల సహాయార్థం రాష్ట్రంలోని ఉద్యోగులు తమ ఒక రోజు వేతనం రూ.100 కోట్లను విరాళంగా ఇస్తున్నట్టు తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి తెలిపారు. మంగళవారం పలు ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి సీఎస్ శాంతికుమారిని కలిసి ఒక రోజు వేతనానికి సంబధించిన పత్రాన్ని అందచేశారు. సెప్టెంబరు నెలలోనే ఒక రోజు వేతనాన్ని తీసుకోవాల్సిందిగా కోరారు.తెలంగాణలోని అన్ని ప్రభుత్వ విభాగాల్లోని ఉద్యోగుల తరుపున సమిష్టి నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు డా.నిర్మల, కె.రాములు, శశిధర్‌రెడ్డి, దర్శన్‌గౌడ్, గోపాల్, అశ్వత్థామరెడ్డి, రమాదేవి, రాబర్ట్ బ్రూష్, మహిపాల్‌రెడ్డి, కె.రామకష్ణ, ఎస్.రాములు, మహేష్, తిరుపతి, సంపత్, పాల్గొన్నారు.

రాహుల్ గాంధీది ద్వంద్వ వైఖరి : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వాలు చేస్తున్న "బుల్డోజర్ పాలిటిక్స్" ప్రజల జీవితాలపై దాడి అంటూ సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను స్వాగతిస్తున్నట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఇదే సందర్భంలో సుప్రీం వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ తీరు ఆశ్చర్యమేస్తుందని తెలిపారు. ఓ వైపు బుల్డోజర్ న్యాయం రాజ్యాంగ విరుద్ధమంటున్న రాహుల్ గాంధీ తెలంగాణలో ఆయన పార్టీ పాలనలో బుల్డోజర్‌తో జరుగుతున్న విధ్వంసంపై మాత్రం మౌనంగా ఉంటూ ద్వంద్వవైఖరిని ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు.తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి బుల్డోజర్‌తో అన్యాయాలను కొనసాగిస్తుంటే ఆయనను ఆపలేని శక్తి హీనులుగా మారారా? లేదంటే ప్రజలను మోసం చేసే మీకు అలవాటైనా డబుల్ స్టాండర్డ్స్ విధానాలను ఇలా కొనసాగిస్తున్నారా? అంటూ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ద్వంద్వ వైఖరిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు.

ఆ విద్యార్థికి విద్యానిధి సాయం అందించండి

- ప్రభుత్వ అప్పీల్‌ను తిరస్కరించిన చీఫ్ జస్టిస్ బెంచ్

నవతెలంగాణ-హైదరాబాద్

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి డబ్బు కరీంనగర్‌కు చెందిన ఒక విద్యార్థికి చెల్లించాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును 5 నెలలకుపైగా ఆలస్యంతో ప్రభుత్వం అప్పీల్ చేయడాన్ని డివిజన్ బెంచ్ తప్పుపట్టింది. సింగిల్ జడ్జి తీర్పు ప్రకారం విద్యార్థికి విద్యా నిధి సాయం అందించాలని చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే బెంచ్ తీర్పు చెప్పింది. సాంఘిక సంక్షేమ శాఖ అప్పీల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

హుస్సేన్ సాగర్ బఫర్ జోన్ వివరాలివ్వండి

హైదరాబాద్ నగరంలోని హుస్సేన్‌సాగర్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల వివరాలు అందజేయాలని ప్రభుత్వానికి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వినోద్ కుమార్ ఆదేశించారు. హుస్సేన్‌సాగర్ వద్ద తమ ఇండ్ల స్థలాల రక్షణకు ఫెన్సింగ్ వేస్తుంటే అధికారులు అడ్డుకుంటున్నారని శరణప్పస్వామి ఇతరులు వేసిన పిటిషన్లను విచారించిన హైకోర్టు పైవిధంగా ప్రభుత్వాన్ని వివరాలు ఇవ్వాలని ఆదేశించింది.

బాధితుల వివరణ తీసుకోండి

శేరిలింగంపల్లి మండలం గుట్టలబేగంపేట వద్ద ఉన్న దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ ఏరియాలోని కట్టడాల కూల్చివేతలకు అధికారులు ఇచ్చిన కూల్చివేత నోటీసులను సవాల్ చేసిన పిటిషన్లను చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే బెంచ్ విచారించింది. కూల్చివేత నోటీసులను షోకాజ్ నోటీసులుగా మార్చాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. షోకాజ్ నోటీసులపై బాధితులు ఇచ్చే వివరణ, వాళ్ల దగ్గరున్న ఆధారాలు పరిశీలించాకే తదుపరి చర్యలుండాలని ఆదేశించి పిటిషన్లపై విచారణ మూసివేసింది. ఇదే విధమైన ఉత్తర్వులు వరంగల్ భద్రకాళి చెరువు వద్దనున్న ఇండ్ల కూల్చివేతల కేసులో కూడా షోకాజ్ నోటీసులుగా మార్చాలని జారీ చేసింది.

కొండలు కొట్టేందుకు పేలుళ్లపై పిల్

జూబ్లీహిల్స్‌లోని నివాస ప్రాంతంలోని కొండలను తొలగించేందుకు పేలుళ్లు చేస్తున్నారంటూ పత్రికల్లో వచ్చిన వార్తలను హైకోర్టు పిల్‌గా మలిచింది. ఈ పిల్‌ను బుధవారం హైకోర్టు సీజే బెంచ్ విచారించనుంది.

దిశ నిందితుల ఎన్‌కౌంటర్‌పై పిటిషన్ల విచారణ షురూ

దిశ నిందితుల ఎన్‌కౌంటర్‌కు పాల్పడిన పోలీసులపై లైంగికదాడి కింద కేసు నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు మంగళవారం విచారణ ప్రారంభించింది. 2019 డిసెంబర్ 6న షాద్‌నగర్ మండలం చటాన్‌పల్లిలో ఎన్‌కౌంటర్ పేరుతో నిందితులను హతమార్చారనే పిల్, ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న వారిపై 302 కింద కేసు నమోదు చేయాలన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలనే పిటిషన్లపై విచారణ బుధవారం కొనసాగనున్నది.

ఫార్మా సిటీ ఏర్పాటు ప్రక్రియ తెరపడిందా? లేదా?

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లిలో ఫార్మాసిటీ ఏర్పాటు ప్రక్రియకు తెరపడిందో లేదో చెప్పాలని రాష్ట్రాన్ని హైకోర్టు ఆదేశించింది. విచారణను 6వ తేదీకి వాయిదా వేస్తూ జస్టిస్ లక్ష్మణ్ ఉత్తర్వులు జారీ చేశారు. భూసేకరణకు 2017లో జారీ చేసిన నోటిఫికేషన్ ఆధారంగా ఏవిధమైన అభ్యంతరాలు స్వీకరణ చేయకుండానే అవార్డు నోటిఫికేషన్ ఇవ్వడం చెల్లదని సింగిల్ జడ్జి తీర్పు చెప్పారనీ, అప్పటి నుంచి కదలిక లేదని, ఆ భూములపై ఉన్న ఆంక్షలను ఎత్తివేసి రైతులకు ఇచ్చేలా ఉత్తర్వులు ఇవ్వాలని రైతుల లాయర్ కోరారు. ప్రభుత్వ వివరణ నిమిత్తం విచారణను ఈనెల 6వ తేదీకి వాయిదా పడింది.

రైస్ మిలర్ల ఆస్తుల జప్తు రద్దు

ప్రభుత్వం అప్పగించిన ధాన్యానికి కస్టమ్స్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను పౌరసరఫరాల శాఖకు అప్పగించని రైస్ మిల్లర్ల ఆస్తులను ప్రభుత్వం జప్తు చేయడాన్ని హైకోర్టు రద్దు చేసింది. రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన వడ్లను మిల్లింగ్ నిమిత్తం మిల్లర్లకు అప్పగిస్తారు. వాటిని మిల్లింగ్ తర్వాత పౌరసరఫరాల శాఖకు నిర్దిష్ట గడువులోగా అప్పగించని రైస్ మిల్లర్ల ఆస్తులను జప్తునకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. చట్ట వ్యతిరేకంగా రెవెన్యూ రికవరీ చట్టం కింద ఆస్తుల జప్తు చేయడం చెల్లదన్న రైస్ మిల్లర్ల వాదనను ఆమోదిస్తూ జస్టిస్ లక్ష్మణ్ తీర్పు చెప్పారు. చట్ట ప్రకారం మిల్లర్ల నుంచి నష్టాన్ని ప్రభుత్వం రాబట్టుకునేందుకు వీలుందనీ, రెవెన్యూ రికవరీ చట్టం కింద తీసుకున్న చర్యలు చట్టబద్ధంగా లేవని తీర్పులో పేర్కొంది.

సాయన్ని చూసి ఓర్వలేకే కాంగ్రెస్ దాడి

- కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఖమ్మంలో కాంగ్రెస్ గుండాల దాడి చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు హరీష్ రావు, పువ్వాడ, సబితా ఇంద్రారెడ్డి వాహనాలపై దాడి చేయటం కాంగ్రెస్ అసహనానికి నిదర్శనమంటూ దాడిని ఖండించారు. ప్రజలకు సాయం చేయటం చేతగాక...సాయం చేస్తున్న వారిని చూసి ఓర్వలేకే ఈ దాడికి తెగబడ్డారని విమర్శించారు. మీరు ప్రజలను నిర్లక్ష్యం చేస్తే వారికి అండగా ఉండటమే తప్పా? అని ప్రశ్నించారు. ప్రజలకు సేవ చేయటం చేతకాదు...సేవ చేసే వారిపై మాత్రం దాడి చేస్తారా? అంటూ నిలదీశారు. ఈ దాడికి ముఖ్యమంత్రి సహా కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఇలాంటి ఎన్ని దాడులు చేసిన సరే...ప్రజల వద్ద బీఆర్ఎస్ శ్రేణులను వెళ్లకుండా ఆపలేరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ చేతగాని, దద్దమ్మ పాలనను ప్రజలు గమనిస్తున్నారనీ, కాంగ్రెస్‌కు సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయమని హెచ్చరించారు.

KNR CONSTRUCTIONS LIMITED

CIN: L74210TG1995PLC130199
Regd. Office : KNR House , 3rd & 4th Floor, Plot No: 114, Phase-I, Kavuri Hills, Hyderabad - 500033.
Ph: 040 -40268759 / 61 /62, Fax: 040-40268760;
website : knrcl.com; E-mail : investors@knrcl.com

29వ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు ఇ-ఓటింగ్ ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపనీ యొక్క 29వ ఏజిఎం నిర్వహణ నోటీసులో పేర్కొన్న వ్యాపారపు సదరు అంశాల నిర్వహణకు వీడియో కాన్ఫరెన్స్ (వీసి)/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారా కంపెని 'కెఎన్ఆర్ కన్స్ట్రక్షన్స్ లిమిటెడ్' యొక్క 29వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) గురువారం, 26 సెప్టెంబర్, 2024న మ.03.00గం.లకు నిర్వహించబడును.
కంపెనీ/ డిపాజిటరీలతో వారి ఇమెయిల్ అడ్రస్‌ను నమోదుచేసిన వారికి ఆర్థిక సంవత్సరం 2023-24 కొరకు వార్షిక రిపోర్టుతోపాటుగా ఎలక్ట్రానిక్ విధానంలో ద్వారా కంపెనీ యొక్క సభ్యులకు ఏజిఎం నోటీసు పంపబడినది మరియు సెబీ సర్యులర్ నెం.సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/ సిఎఫ్‌డి-పిఓడి-2/పి/సిఐఆర్/2023/167 తేది.07 అక్టోబర్, 2023 మరియు ఇతర సంబంధిత సర్యులర్లతో చదవగల సర్యులర్లు తేది.8 ఏప్రిల్, 2020 మరియు 13 ఏప్రిల్, 2020 మరియు 13 జనవరి, 2021, 21/2021 తేది.14 డిసెంబర్, 2021 మరియు 02/2022 తేది.5 మే, 2022, 10/22 తేది.28 డిసెంబర్, 2022 మరియు ఇటివలీ 09/2023 తేది.25 సెప్టెంబర్, 2023తో చదవగల కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ) దీని సర్యులర్ తేది.5 మే, 2020చే జారీచేసిన సర్యులర్లను అనుసరించి భౌతిక హాజరు లేకుండా సమావేశం నిర్వహించబడును. ఏజిఎం నోటీసు & వార్షిక రిపోర్టు మా కార్పొరేట్ వెబ్‌సైట్: www.knrcl.com పై మరియు సిడిఎస్ఎల్ వెబ్‌సైట్: www.cdslindia.com పై అప్‌లోడ్ చేయబడినవి.
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108 మరియు ఇతర వర్తించు నియమాలు, సవరించినట్లుగా కంపెనీస్ (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 20 మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 44ను అనుసరించి, ఎలక్ట్రానికల్లీ వాటి ఓటును వినియోగించుటకు ఫిజికల్ లేదా డిమేటిరియలైజ్డ్ రూపంలో వాటాలను కలిగిన దీని సభ్యులకు ఇ-ఓటింగ్ సదుపాయం కంపెనీ కల్పిస్తున్నది. న్యాయమైన మరియు పారదర్శక విధానంలో చట్టాన్ని అనుసరించి ఇ-ఓటింగ్ ప్రక్రియను నిర్వహించుటకు శ్రీ.వికాస్ సిరోహియా, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ వారిని బోర్డు నియమించింది. ఇ-ఓటింగ్ వసతి కొరకు సిడిఎస్ఎల్ యొక్క సేవలను కంపెనీ నియమించింది, ఇది www.evotingindia.com వద్ద లభించును.
ఎ) వ్యాపారం యొక్క అన్ని అంశాలు ఎలక్ట్రానిక్ విధానం రూపంలో ఓటింగ్ ద్వారా నిర్వహించబడును.
బి) కటాఫ్ తేది అనగా గురువారం, 19 సెప్టెంబర్, 2024 నాటికి ఫిజికల్ రూపంలో లేదా డిమేటిరియలైజ్డ్ రూపంలో వాటాలను కలిగియున్న సభ్యులు నోటీసులో పేర్కొన్న వ్యాపార అంశాలపై ఎలక్ట్రానికల్లీ వారి ఓటును వినియోగించవచ్చును. ఏజిఎం సమయంలో ఇ-ఓటింగ్ మరియు ఓటింగ్ కొరకు సభ్యుల ఓటింగ్ హక్కులు కటాఫ్ తేదినాటికి కంపనీ యొక్క చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనంలోని వారి షేర్‌హోల్డింగ్ నిష్పత్తిలో ఉంటాయి.
సి) కంపెనీచే ఇ-మెయిల్ ద్వారా అన్ని నోటీసులు పంపించుట 3 సెప్టెంబర్, 2024న పూర్తి అయినది.
డి) ఓటింగ్ వ్యవధి సోమవారం, 23 సెప్టెంబర్, 2024న (ఉ.09.00గం.లు) ప్రారంభమగును మరియు బుధవారం, 25 సెప్టెంబర్, 2024 న (సా.5.00గం.లు) ముగియును. ఆ తరువాత రిమోట్ మోడ్యూల్ సిడిఎస్ఎల్‌చే డిసేబుల్ చేయబడును మరియు సదరు తేది తరువాత అనుమతి ఉండదు. వాటాదారులు తీర్మానంపై ఒక్కసారి ఓటును వినియోగిస్తే తదనంతరం మార్చుటకు వీలుండదు.
ఇ) కంపెనీచే ఏజిఎం నోటీసు పంపించిన తరువాత కంపనీ యొక్క సభ్యునిగా మారినా లేదా కటాఫ్ తేది అనగా 19 సెప్టెంబర్, 2024 నాటికి సభ్యుల రిజిస్టర్‌లో పేరుగలవవరైనా వ్యక్తి, కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.knrcl.com లేదా సిడిఎస్ఎల్ వెబ్‌సైట్: www.cdslindia.com లో ఏజిఎం నోటీసును వీక్షించవచ్చును. సదరు వ్యక్తి evoting@cdslindia.com వద్ద అభ్యర్థనను పంపించుట ద్వారా లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును. అయితే ఇదివరకే రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు సిడిఎస్ఎల్‌తో నమోదుచేసిన వ్యక్తి నోటీసులో పేర్కొన్న విధానాలను అనుసరించుటచే అతను/ఆమె ప్రస్తుతమున్న యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌ను ఉపయోగించుటచే ఓటును వినియోగించవచ్చును.
ఎఫ్) వీసీ/ఓఏవిఎం వసతి ద్వారా ఏజిఎంకు హాజరవుతున్న అట్టి సభ్యులు మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తీర్మానాలపై వారి ఓటును వినియోగించిన మరియు అలాచేయుట నుండి నిరోధించబడిన వారు సిడిఎస్ఎల్ ఇ-ఓటింగ్ సిస్టమ్‌ద్వారా వీసీ/ఓఏవిఎం ద్వారా ఏజిఎం సమయంలో ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా ఓటును పొందుటకు అర్హులు.
జి) ఏజిఎంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్‌చే వారి ఓటును వినియోగించిన సభ్యుడు వీసీ/ఓఏవిఎం ద్వారా ఏజిఎంకు హాజరు కావచ్చు కానీ మళ్లీ ఓటును వినియోగించుటకు అనుమతి ఉండదు.
హెచ్) భౌతిక రూపంలో వాటాలను కలిగియున్న సభ్యులు లేదా కంపెనీతో వారిఇమెయిల్ అడ్రస్‌లు నమోదుచేయని వారు కంపెనీ లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్/ డిపాజిటరీతో నమోదుచేసిన ఇమెయిల్ ఐడిల ద్వారామాత్రమే సభ్యులకు ఇవ్వబడిన నోటీసుగా ఇ-ఓటింగ్ నిమిత్తం లాగిన్ క్రెడెన్షియల్‌తో ఏజిఎం నోటీసు స్వీకరించుటకు rnt.helpdesk@linkintime.co.in (కంపెనీస్ రిజిస్ట్రార్ & షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్)కు వారి పేరు &ఫోలియో నెం./డిపి ఐడి మరియు క్లయింట్ ఐడిని పంపించాలి. డిమాట్‌లో వాటాలను కలిగిన సభ్యుల కొరకు సంబంధిత డిమాట్ ఖాతాతో వారి ఇమెయిల్ ఐడిని నమోదుకు వారి డిపిని సంప్రదించాలి.
ఐ) ఇ-ఓటింగ్‌కు సంబంధించిన వివరణాత్మక సూచనల కొరకు, సభ్యులు దయచేసి ఏజిఎం నోటీసులోని సెక్షన్ 'ఇ-ఓటింగ్ ఇన్‌స్ట్రక్షన్స్'ను రిఫర్ చేయవచ్చును. ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏవేని ప్రశ్నలు లేదా సమస్యలు కలిగియున్న సభ్యులు తరచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఏక్యూస్) మరియు హెల్ప్‌సెక్షన్ క్రింద www.evotingindia.com వద్ద లభించు ఇ-ఓటింగ్ మ్యానువల్స్‌ను రిఫర్ చేసుకోవచ్చును లేదా helpdesk.evoting@cdslindia.comకు ఇమెయిల్ వ్రాయవచ్చును. ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్ వసతికి సంబంధించిన అన్ని సాధికబాధలను శ్రీ.రాకేష్ దల్వీ, మేనేజర్ (సిడిఎస్ఎల్), సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్, ఎ-వింగ్, 25వ అంతస్తు, మారథాన్ ఫ్యూచర్క్స్, మఫత్‌లాల్ మిల్ కాంపౌండ్స్, ఎన్ ఎం జోషి మార్గ్, లొయర్ ప్యారెల్ (తస్ట్), ముంబయి-400013 వారికి తెలియజేయవచ్చు లేదా helpdesk.evoting@ cdslindia.com కుమెయిల్ చేయండి లేదా కాల్ చేయండి 1800225533.
జె) సభ్యులు investors@knrcl.com కు మెయిల్ వ్రాయుటచే ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏదేని విషయంలో శ్రీమతి హరిత వారణాసి, కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్ వారిని సంప్రదించవచ్చును.

బోర్డు ఉత్తర్వుల మేరకు
సం/-
హరిత వారణాసి
కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 04-09-2021

LOKESH MACHINES LTD

Regd. Off: B-29, EEIE STAGE-II, BALANAGAR, HYDERABAD- 500037
Ph: 040-23079310, E-mail:cosecy@lokeshmachines.com Website: www.lokeshmachines.com
CIN:L29219TG1983PLC004319

40వ వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్ సమచారం మరియు పుస్తక ముగింపు ప్రకటన

1) ఇందుమూలంగా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా కంపెనీ యొక్క ఏజిఎం నిర్వహణ నోటీసులో లిస్టుచేసిన వ్యాపార నిర్వహణకు ఎంసిఏ మరియు సెబీ (ఇకమీదట ఉమ్మడిగా 'సర్యులర్లు'గా పేర్కొనబడును)చే జారీచేసిన గత సర్యులర్స్‌తో చదవగల సెక్యూరిటీస్ మరియు ఎక్స్‌ఛేంజ్‌బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ)చే జారీచేసిన సర్యులర్ నెం.సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/పిఓడి-2/పి/సిఐఆర్/2023/167, తేది 7,అక్టోబర్,2023తో చదవగల సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ(ఎంసిఏ)చే జారీచేసిన జనరల్ సర్యులర్ నెం.09/2023. తేది.25,సెప్టెంబర్,2023తోచదవగల కంపెనీల చట్టం, 2013 (ది చట్టం)ను అనుసరించి శుక్రవారం, 27 సెప్టెంబర్, 2024న ఉ.11.00గం.లకు (వర్చువల్)వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి)/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారా లోకెష్ మెషీన్స్ లిమిటెడ్ (ది కంపెనీ)యొక్క 40వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) నిర్వహించబడును.
2) పై సర్యులర్లను అనుసరించి, పై పేర్కొన్న నోటీసు మరియు వార్షిక రిపోర్టును కంపెనీ/ డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వారి ఇమెయిల్ ఐడిలను నమోదుచేసిన సభ్యులందరికీ ఇమెయిల్ ద్వారా మాత్రమే పంపబడినది. వార్షిక రిపోర్టుతోసహా నోటీసు కంపెనీ వెబ్‌సైట్: htssp://www.lokeshmachines.com/investment-center-php?key=annual-reports06-15-56 మరియు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ www.bseindia.com మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్:www.nseindia.com మరియు ఎన్ఎస్‌డిఎల్ వెబ్‌సైట్: https://www.evoting.nsdl.com పై కూడా లభించును.
3) సభ్యులు వీసీ/ఓఏవిఎం ద్వారా ఏజిఎంకు హాజరు కావుచ్చును లేదా ఏజిఎంకు వారి రిమోట్ ఇ-ఓటింగ్ లాగిన్ క్రెడెన్షియల్స్ మరియు సెలెక్టింగ్ ఈవెన్‌ను ఉపయోగించుటచే https://www.evoting.nsdl.com వద్ద ఎన్ఎస్‌డిఎల్ ద్వారా కల్పించిన ఏజిఎం యొక్క లైవ్ వెబ్‌కాస్టను వీక్షించవచ్చును. కంపెనీ యొక్క 40వ ఏజిఎంలో పాల్గొనుటకు సూచనలు మరియు సదరు ఏజిఎంలో ఎలక్ట్రానిక్ విధానంచే ఓటును వినియోగించుటకు లేదా రిమోట్ ఎలక్ట్రానిక్‌లో పాల్గొను విధానం ఏజిఎం నిర్వహణ నోటీసులో పేర్కొనబడినది.
4) వీసీ/ఓఏవిఎం సదుపాయం ద్వారా పాల్గొంటున్న సభ్యులను కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 103 క్రింద కోరం పరిగణించుట నిమిత్తం లెక్కించబడును.
5) సమయానుసారం సవరించిన అందులో పేర్కొన్న రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ &డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44ను అనుసరించి, ఎన్ఎస్‌డిఎల్‌చే కల్పించిన రిమోట్ ఇ-ఓటింగ్ సర్వీస్ ద్వారా ఎలక్ట్రానికల్లీ వారి ఓటును వినియోగించుటకు సదుపాయం కంపెనీ దీని సభ్యులందరికీ కల్పిస్తున్నది. కటాఫ్ తేది.20,సెప్టెంబర్,2024 నాటికి భౌతిక/ ఎలక్ట్రానిక్ రూపంలో వాటాలను కలిగిన సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్‌చే వారి ఓటును వినియోగించవచ్చు. తదుపరిగా, ఎలక్ట్రానిక్ విధానంచే ఓటింగ్ కొరకు వసతి ఇచిచరకు రిమోట్ ఇఓటింగ్‌చే వారి ఓట్లను వినియోగించని సభ్యులకు ఏజిఎం వద్ద కూడా అందుబాటులో ఉంటుంది.
6) ఇ-ఓటింగ్‌కు సంబంధించిన యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను వివరాలతోసహా సమాచారం & సూచనలు ఇమెయిల్ ద్వారా సభ్యులకు పంపబడినవి. అవే లాగిన్ క్రెడెన్షియల్స్‌ను వీసీ/ఓఏవిఎం ద్వారా ఏజిఎంకు ఉపయోగించవచ్చును.
7) కంపెనీ యొక్క ఏజిఎం నోటీసు ఎలక్ట్రానిక్ డిస్పాచ్ పూర్తయిన తేది: 03,సెప్టెంబర్,2024.
8) రిమోట్ ఇ-ఓటింగ్ విధానం 24, సెప్టెంబర్, 2024నఉ.09.00గం.లకు (ఐఎస్‌టి) ప్రారంభమగును మరియు 26, సెప్టెంబర్, 2024న సా.5.00గం.కు (ఐఎస్‌టి) ముగియును. రిమోట్ ఇ-ఓటింగ్ విధానం 26, సెప్టెంబర్, 2024న సా.5.00గం.ల తరువాత నిలిపివేయబడును. ఆ తరువాత రిమోట్ మోడ్యూల్ సిడిఎస్ఎల్ ద్వారా నిలిపివేయబడును మరియు సదరు తేది తరువాత అనుమతి ఉండదు. వాటాదారులు తీర్మానంపై ఒక్కసారి ఓటును వినియోగిస్తే తదనంతరం మార్చుటకు వీలుండదు.
9) రిమోట్ ఇ-ఓటింగ్‌చే అతను/ఆమె ఓటును వినియోగించిన తరువాత కూడాను ఏజిఎంలో సభ్యులు పాల్గొనవచ్చును కానీ, ఏజిఎంలో మళ్లీ ఓటుకు అనుమతి ఉండదు. కటాఫ్ తేది అనగా 20సెప్టెంబర్, 2024 నాటికి నిర్వహించబడుతున్న రిజిస్టర్ ఆఫ్ బెనిఫిషియల్ రిజిస్టర్‌లో లేదా సభ్యుల రిజిస్టర్‌లో పేరుగల ఎవరైనావ్యక్తి, ఏజిఎం వద్ద రిమోట్ ఇ-ఓటింగ్ లేదా ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్ వసతిని పొందుటకు అర్హులు.
10) కంపెనీ వాటాలను కొనుగోలుచేసిన మరియు నోటీసు పంపించిన తరువాత కంపెనీ సభ్యుడిగా మారినా మరియు కటాఫ్ తేది నాటికి వాటాలను కలిగిన ఎవరైన వ్యక్తి, ఏజిఎంనోటీసులో పేర్కొన్న లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను పొందవచ్చును. ఇ-ఓటింగ్‌కు ఇదివరకే నమోదుచేసిన సభ్యుడు రిమోట్ ఇ-ఓటింగ్‌కు ప్రస్తుతమున్న యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చును.
11) డిమేటిరియలైజ్డ్ రూపంలో,భౌతిక రూపంలో వాటాలను కలిగియున్న మరియు వారి మెయిల్ అడ్రస్‌లను నమోదుచేయని సభ్యులకు ఏజిఎం సమయంలో ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఓటింగ్ రిమోట్ ఇ-ఓటింగ్ విధానం అనునది ఏజిఎం నోటీసులో పేర్కొనబడినది.
12) కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 91 యొక్క నియమాలను అనుసరించి జరగబోయే కంపెనీ యొక్క 40వ వార్షిక సర్వసభ్య సమావేశం నిమిత్తం కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు 21, స